విషాద గీతం

బ్రహ్మా ఆ నర్సుల మాట వినివుండక పోయివుంటే, రాధ జీవితం యింత దారుణంగా అంతమయ్యేది కాదేమో! ఏ మాటలు రాధ వినకూడదో ఆ మాటలే ఆమె చెవిని బడ్డాయి. అవి వినడం ఫలితంగా రాధ పుష్పంలాంటి తన జీవితం చేతులారా నాశనం చేసుకుంది. తళతళలాడుతూ పైకి వచ్చే సుకుమారమైన లతను గోటితో గిల్లి వేదాలు. మొదలంటా వాలిపోతుంది. గొడ్డలిపెట్టు అనవసరం. ఒక జీవితంలో పున్నమి వెన్నెల విరిసేందుకూ, కారుచీకటి క్రమ్ముకొనేందుకూ కూడా అలాంటి ఒక్క మాట చాలు. అందులో రాధలాంటి వారి సంగతి చెప్ప నవసరం లేదు.

తెల్లని పరుపుపైన కల్యాణశిష్టంగా పడి వుంది రాధ. అది స్పెషల్ వార్డు. ఆ గదిలో రాధ ఒక్కతే రోగి. జబ్బు నయమైంది. కాని లేచితిరిగే శక్తి రాలేదింకా! పైన తిరిగే ఫంకాను చూస్తూ నిర్లిప్తంగా వుంది రాధ. అంతకుముందే స్నేహితురాలు లీల వచ్చి మాటాడి వెళ్ళింది. తనకు నయమయ్యాక "పిక్నిక్" ప్రోగ్రాం వుందని చెప్పింది. తన గ్రూప్ అంతా వస్తారు కాబోలు. అందరినీ తన చిలిపితనంతో నవ్వించి కవ్వించాలి సరదాగా! ఏమిటేమిటో ఆలోచిస్తూ వుంది పదహారేళ్ళ అమాయక రాధ.

మధ్యాహ్నం పన్నెండు కావస్తోంది. ఆ పూట డ్యూటీనుండి రిలీవ్ అయిపోతున్న నర్సులు టెంపరేచర్ తీసుకుందుకు వచ్చారు. నార్మల్‌గా వుంది. చార్టులో మార్కు చేసి గడప దాటబోతూ ఒక నర్సు ప్రక్క నర్సుతో అంటూంది మెల్లిగా!

"ఇక యీ అమ్మాయి జీవితం యింతే కదా పాపం. ఏ ఆనందం అనుభవించేందుకు లేదు కదా! పదహారేళ్ళకే యీ జబ్బు రావాలా! ఎప్పుడూ యిలా బెడ్‌లో వుండాల్సిందే కదా! ఛీ పాపం" అంటూ తన సానుభూతిని వ్యక్తపరిచింది.

ఐ. హేమలత

ఆ మాటలన్నీ ఒక్కటికూడా విడకుండా విన్నది రాధ. అతి సమీపంలో పిడుగుపడినా అంత అచేతను రాలయ్యేది కాదేమో! తన కా విషయం యిన్నాళ్లూ తెలీదు. తన జీవితమంతా యిలా మంచంపై గడిచిపోవాలట. "ఏంపాపం చేశాను భగవాన్!" కళ్ళవెంట ధారగా నీరు కారుతూ వుంది. అలా ఎంతసేపుందో తనకే తెలీదు. తనకోసం కారియర్ తెచ్చిన జవాను యింటికి వెళ్ళి చెప్పినట్లున్నాడు. తమ్ముడు రఘు వచ్చి ఆత్రంగా "అన్నం తినలేదేం రాధా!" అన్నాడు. తలెత్తి తమ్ముడివైపు చూడలేక దిండులో తలదాచుకుని భోరుమంది. వాడికేమని చెప్తుంది. వాడే కారియర్ తెరిచి తన ముందుంచాడు. కన్నీటి పొరలు అడ్డుపడ్తూ వుంటే భోజనం ముగించింది. తమ్ముడు వెళ్ళింతర్వాత మూడు గంటల దాకా తలుపువేసుకుని ఏడ్వగలిగినంతసేపూ తనివితీరా ఏడ్చింది. సాయంత్రం టెంపరేచర్ నూరు దాటిపోయింది. ఆశ్చర్యంగా చూస్తున్న నర్సుకు వాడిపోయిన రాధ కళ్లు జవాబు చెప్పాయి. మొదటినుండీ ఆప్యాయంగా చూచే నర్సుల్లో ఆమె ఒకతె. తలుపేసి వచ్చి "ఎందు కేడ్చే"వంది. ఎంత బ్రతిమాలినా రాధ "నాకీ జబ్బు నయం కాదు కదూ!" అంటుందే తప్ప మరోమాట చెప్పదు. "ఆ మాట నీ కెవరు చెప్పారు? జబ్బులు నయంకాక అలాగే వుంటాయా! మేమంతా వున్న దెందుకు? ఏడ్చి మళ్ళీ జ్వరం తెచ్చుకున్నావు. నాలుగు రోజుల్లో డిశ్చార్జి చేయాలనుకుంటున్నారు: ఇలా అయితే ఎలాగమ్మా" అని నచ్చచెప్పింది. అదంతా రాధ యీ చెవినుండా విని ఆ చెవి ద్వారా విడిచిపెట్టింది. "తనకు జబ్బునయం కాదు." అది ఒక్కటే ఆమెకు నమ్మదగిన మాట. తానికమందులు తీసుకోగూడదు. వాటి వల్ల లాభంలేదు. అన్నీ మానెయ్యాలి. అర్థంలేని యీ జీవితానికి యిక యేమీవద్దు, అనుకుంది. అవే ఆలోచనలు రాధ మనస్సులో గాఢంగా నాటుకుపోయాయి. ఉదయం చూడానికి వచ్చిన డాక్టరుతో "నే నింటికి వెళ్తా"నంది. చార్టుచూసి "జ్వరం తగ్గాలమ్మా" అన్నాడు. "నాకు తగ్గదు!" నిర్భయంగా నిశ్చలంగా చెప్తున్న రాధవైపు నివ్వెరపోయి చూశాడు డాక్టరు. సాయంత్రం వరకూ నచ్చచెప్పడానికి ప్రయత్నించి విఫలులై రాధ తండ్రికి తెలిపారు.

బరువెక్కిన గుండెతో యింట్లో అడుగు పెట్టింది. జీవితంలో తన కేమీ లేదనుకున్న పదహారేళ్ళ రాధ. వంటరిగా కూర్చుని ఆలోచిస్తూ వున్న రాధ దగ్గరకు తండ్రి వచ్చి "బాగా రెస్టు తీసుకోవాలమ్మా! కొన్నాళ్ళపాటు కదలకుండా వుండాలి", అన్నారు. "కొన్నాళ్ళపాటు" అంటూ

గర్భనిరోధము

సంసార జీవితం అనుభవించుతూ కూడ, అవసరము, [illegible], పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి సరియైన 31 మార్గాలు 'సంతానము' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనప్పుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, అసలు సంతానమే కలగని వారికి కారణాలు, వగైరా మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా ఎదుగునట్లు చేసుకొనే మార్గాలు అవసరమైన [illegible] సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఎ. గారు 'సంతానం' అనే పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలకు తీర్పుగల అపూర్వ గ్రంథం. [illegible] పుస్తకం. మూర్తి [illegible], 83. [illegible] రోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాసి వి. పి. ఖర్చుతో సహా రు. 3-50 [illegible] పుస్తకం ఇంటనే పోస్టుద్వారా పంపబడును.

SWASTIK

న్నప్పుడు ఆయన గొంతు వణుకుతున్నట్లు రాధ గమనించకపోలేదు. ఆయన చెప్పేటప్పుడు సూటిగా తనవైపుచూచి చెప్పలేక ఎటో చూస్తూ చెప్పారు. "ఎందుకీ తెర వెనుక భాగోతం?" అనుకుంది రాధ. అందరిమీదా అన్నిటిమీదా ఏదో చెప్పరాని నిర్లక్ష్యం. జీవితంపై నిర్లక్ష్యం. తల్లి యేదన్నా చెపితే "నాకెందుకమ్మా!" అనడం రాధకు పరిపాటయింది. ఆ సమాధానం తల్లికి శూలంలా తగిలేది. చిన్నపిల్ల రాధ కెందుకీ వైరాగ్యం అనుకునేది తల్లి. మిగతా పిల్లలంతా కలకలలాడుతూ సినిమాలకూ, పార్టీలకూ వెళ్తూ సరదాగా వుంటే, రాధ తన కేమీ సంబంధంలేనట్లు నవలలు చదువుతూ ప్రొద్దుపుచ్చేది. రాధ అనే వ్యక్తి ఆ యింట్లో లేనట్లే ప్రవర్తించేది. అనారోగ్యానికి తోడు పిచ్చి పిచ్చి ఆలోచనలతో మనస్సు పాడుచేసుకుని మళ్ళీ ఆస్పత్రి పాలయింది. తను వెళ్ళనంటుంది. కాని తల్లిదండ్రులు వూరుకుంటారా! చేతులారా మృత్యువు కప్పగించలేరుగా! నర్సులు గంట గంటకూ చూస్తున్నారు. రాధకు ఆ మందులు మంచినీళ్ళలా కన్పిస్తున్నాయి. నమ్మకంలేనప్పుడు ఎన్నివుంటే యేంలాభం! మందులకన్నా ముందు మనోబలం వుండాలి కదా! ఈ డాక్టర్లు, నర్సులు ఎందుకిలా నాటకమాడ్డం? లాభంలేదని తెలిసివుండీ మందులు వాడటం ఎందుకు?

ఈ సారెందుకో రాధ ఆలోచనలన్నీ ఒకే వ్యక్తిపై నిలిచిపోయాయి. ఏదో చెప్పరాని ఆరాటం. ఆ వ్యక్తికి మనసువిప్పి అన్నీ చెప్పుకోవాలని ఆత్రం. రవి రాధకు తెలీకుండా రాధ హృదయంలో ప్రత్యేకస్థానమేర్పరచుకున్న వ్యక్తి. అతన్నిగురించి ఆలోచనలు అప్పుడప్పుడూ రాధలో తలెత్తక పోలేదు. అయితే ఈ నాటి అంత బలంగా నాటుకుపోలేదు. అతన్ని చూడాలనీ ఏకాంతంగా తనబాధ చెప్పుకుని భోరునఏడ్వాలనీ రాధ వూరికే ఆరాట పడ్తూందిప్పుడు.

నాలుగేళ్ళ క్రిందట ఇరుగు పొరుగునవున్న బంధువులు, రవీ, రాధా. అప్పుడు వకే మాటమీద నిలచిన స్నేహం వారిది. ప్రతి దానిలోనూ అన్యోన్యంగా వుండేవారు. అలా రెండేళ్లున్న తర్వాత, కాలమూ వయస్సూ కలసి రవీ రాధలను దూరంచేశాయి. పెద్దవాళ్ళకు ఒకరి విషయాలు ఒకరికి తెలుస్తున్నాయికాని ప్రత్యేకంగా రాధవిషయం రవికీ, రవి విషయం రాధకూ తెలిసేదికాదు. రవి బి. ఎ. చదువుతున్నాడని విన్నప్పుడు, రాధ కళ్ళల్లో రవి రూపంనిలచి గిలిగింతలు పెట్టింది. చూడాలనే ఆత్రం రాధను బాధించింది. అదంతా తను జబ్బు పడక ముందు విషయం. కాని యిప్పుడెలా రవికి ముఖం చూపగలదు? జీవచ్ఛవంలా వున్న తన్ను యిదివరకులాగా, రవి చూడగలడా! రాధ రోజు రోజుకూ మనస్సు వికలం చేసుకుంటూంది.

ఇక రవి: రవికి చిన్నప్పటినుండీ రాధపై వక విధమైన అభిమానం వుండేది. రాధ ఏం చెప్పినా కాదనే వాడుకాదు. రాధ చిలిపి పనులకు ముగ్ధుడై ఆనందించేవాడేకాని, వక్క మాటకూడా అనేవాడు కాదు. ఆ అభిమానమే దూరమైన తర్వాత రాధపట్ల అనురాగ బంధమైంది. కాని రవి యేనాడూ రాధకు తెల్పలేదు. ఎన్నోసార్లు రాధను చూడాలనీ, నవ్వించి కవ్వించాలనీ ఆత్రపడేవాడు. కానీ తాను అస్వతంత్రుడు. రాధ ఈపాటికి చాలా పెద్దదై వుంటుంది. "ఇప్పుడు గుర్తించగలనా! చిన్నప్పటి రాధకూ యిప్పటికీ ఎంతతేడా వుంటుందో!" రాధను చూడ్డానికి వెళ్తున్న రవి ఆలోచనలవి.

కానీ......కానీ.....తన రాధేనా ఆ అమ్మాయి? తనతో పలకదేం? ఏదో దిగులుగా సర్వం పోగొట్టుకున్న దానిలా, అలా దీనంగా వున్నదేం? ఆ చలాకీ తనమంతా 'యేమయింది? ఏమిటీ రాధలోని మార్పు? వంటరిగా కిటికీగుండా ఎటో చూస్తూ నిలబడివున్న రాధను "రాధా" అన్నాడు. "ఆ" అంటూ యిటు తిరిగిన రాధ కళ్ళల్లో నీళ్లు చక్రాలు తిరిగాయి. "ఎందుకు రాధా!" దగ్గరగా వచ్చాడు రవి. "చెప్పలేను రవీ!" అంటూ త్వరగా వెళ్ళిపోయింది. రాధ చెప్పలేని విషయం యేమిటి? రవి మనస్సంతా వికలమైపోయింది. తనదగ్గర దాచడమెందుకు? తప్పించుకు తిరిగే రాధనుండి యేవిషయమూ తెలుసుకోలేక పోయాడు. నిలదీసి అడిగేందుకు రాధ తలెత్తి కూడా చూడటం లేదు. ఆఖరికోనాడు దొరికిపోయింది రాధ.

చల్లని వెన్నెల పాల నురగలా పరచుకుని వుంది. డాబాపై వంటరిగా చందమామ చూస్తూ నిలబడివుంది రాధ. మధ్య మధ్య చిరుమబ్బులు దోబూచులాడుతూ వున్నాయి. క్రిందినుండి రేడియో భావగీతం ప్రసారం చేస్తూవుంది. అదేదో విషాదగీతం. మామిడి చెట్టుకల్లుకున్న మాధవీలత తుఫాను దెబ్బకు వాడి నేలరాలిపోయింది. అది ఆ గీతంలోని సారాంశం. రాధకు గుండెలు పిండినట్లయింది. ఏదో అవ్యక్త బాంధవ్యం తనకూ, ఆ మాధవీలతకూ వున్నట్లు భావించింది. కళ్లు రాధ మాట వినకుండా అశ్రువులు రాలుస్తున్నాయి. కళ్లు తుడుచుకుని వెనక్కు తిరగగానే వెనుకనే అర్థంగాని ఆమె ఆవేదనను పంచుకునేందుకు నిల్చునివున్న రవి కనిపించాడు. రవిని చూడగానే రాధ కాళ్లు తడబడ్డాయి. రవి చాచిన చేతుల్లో తూలిపడింది. "నీబాధ నాకుచెప్పవా రాధా!" అన్నాడు రవి ఆవేదనగా. రవి హృదయంలో తలదాచుకుని రాధ కుమిలిపోతూంది. గంటలకొద్దీ వోదార్చిన తర్వాత తన బాధంతా రవికి చెప్పింది, అంతావిని రవి పగలబడి నవ్వాడు. ఆ నవ్వులో లేదనుకున్న ఆశాజ్యోతి రాధకు కన్పించింది. ప్రశాంత గంభీరమైన రవి నవ్వులో రాధకు తనజీవితం ప్రతిబింబించింది. అంతకన్నా రాధకేం కావాలి!

మోడువారిన రాధ జీవితం తిరిగి చివురించడం మొదలిడింది. అనురాగంలో అంత మహిమ వుందని రాధకు అవగాహన కాసాగింది. ఆరిపోవలసిన రాధ జీవితజ్యోతి దేదీప్యమానంగా వెలుగుతూందిప్పుడు. భగవంతుని ఎదుట నిల్చి "నా జీవితాంతం వరకూ నా రవి నాపై చూపే అనురాగానికి అడ్డు కలిగించకు భగవాన్" అని నిండు హృదయముతో ప్రార్థించేది. రాధ ప్రార్థనలూ, నోచిన నోములూ ఫలించే సమయం దగ్గరకు వచ్చింది. కానీ...

తెల్లవారితే మూడు రోజులుంది—రవీ, రాధలు దంపతులయ్యే శుభ ముహూర్తం. రవి మనసు రాధ రూపాన్ని క్షణమొకయుగముగా వూహించుకుంటూ తన్మయత్వం చెందుతూ వుంది. సాయంత్రం టిఫిన్ అయిన తర్వాత వాలుకుర్చీలో కూచుని ఊహాల ఊయలలో ఊగుతున్నాడు. అలా కొన్ని క్షణాలు గడిచాయి. భగవంతుడు ఇక రవిని

సుఖజీవిత సేవ

భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠరోగనివారిణి

భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ నూనె, లేహ్యము.

డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు,

5/32, మేల్ మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.

ఈ అమోఘమైన
మత్స్య భోజనాన్ని
వండి రుచి చూడండి

½ పౌను వండిన చేప, ½ పైంటు పాలు, 3 టీ చెంచాల నిండుగా బ్రౌన్ అండ్ పాల్సన్ పేటెంట్ కార్న్ ఫ్లవర్, 1 ఔన్సు వెన్న. ఒక పెద్ద చెంచానిండుగా తుంపిన పార్ స్లె, బంగాళాదుంప గుజ్జు, నిమ్మరసం, చేపముళ్లు చర్మముతీసివేసి పలుచని ముక్కలుగా కోయవలెను. పెనములో వెన్నను కరుగపెయవలెను. బ్రౌన్ అండ్ పాల్సన్ పేటెంట్ కార్న్ ఫ్లవర్ దానిలో చేర్చి బాగుగా కలుపవలెను. పొయ్యినుండిదింపి పాలు పోసి బాగుగా కలియబెట్టవలెను. మరల నిప్పుమీద నుంచి ఉడికేవరకూ కలుపుచూ మూడు నిమిషాలు ఉడుకపెయవలెను. చేప పార్ స్లె నిమ్మరసం చేర్చి జాగ్రత్తగా కాలింపు వేయవలెను. దీనిని కాలేప్రమాదం లేని గిన్నెలోవుంచి బంగాళా గుజ్జు పైనవేసి మధ్యమైన వేడిమీద 20 నిమిషాలు ఉడుకపెయవలెను.

ఇంగ్లీషు, హిందీ, లేక తమిళ భాషంలో నున్న ఉచితంగా ఇవ్వబడే, ఉత్సాహకరమైన కొత్త వంటివంటల పుస్తకము కోసం దిగువ కూపను పూరించి పంపండి.
(అక్కర్లేని భాషను కొట్టి వేయండి)

తపాలా ఖర్చుల నిమిత్తం 15 నయాపైసల తపాలాబిళ్లలను ఇందుతో పంపియున్నాను.
మిస్టర్/మిసెస్/మిస్.........................
....
చిరునామా..................................
....
....
డిపార్టుమెంటు A W-12
కార్న్ ప్రాడక్ట్స్
(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.
పోస్టు బాక్సు నం.994, బొంబాయి-1.



బ్రౌన్ అండ్ పాల్సన్ కార్న్ ఫ్లవర్ పేటెంట్ అయివున్నది. ఈ పరిశుద్ధాన్ని పరీక్షించండి: కాచి చల్లార్చిన ఒక గ్లాసుడు నీటిలో రెండు పెద్ద చెంచాల నిండుగా బ్రౌన్ అండ్ పాల్సన్ పేటెంట్ కార్న్ ఫ్లవర్ వేసి కలియబెట్టండి. 24 గంటల తరువాత పరీక్షించి చూస్తే ఏవిధమైన దుర్వాసన, పలకలు, హానికరమైన సూక్ష్మజీవులు, లేక పరిశుద్ధముగా నుండును. బ్రౌన్ అండ్ పాల్సన్ వారి తదితర శ్రేష్ఠమైన సరకులు: రైస్లీ, కస్టర్డు పౌడర్. సువాసనకరమైన కార్న్ ఫ్లవర్.

కార్న్ ప్రాడక్ట్స్ కొ., (ఇండియా) ప్రయివేట్ లి.,
భారతదేశమునకు ఏజెంట్లు: ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్.

విషాదగీతం

అలా ఆనందంగా వుండలేక పోయాడూ ఎర్రని సైకిల్ పై వచ్చిన వ్యక్తి గులాబిరంగు కాగితం గల కవరునందించాడు. అదిరేగుండెలను అదిమి పట్టుకుని చదివిన రవి, హృదయ విదారకంగా "రాధా" అన్నాడు. "స్టార్ట్ ఇమీడియట్లీ, రాధా సీరియస్." రవి పెదవులు వణుకుతూ ఉచ్చరిస్తున్నా యా మాటలు.

స్వాధీనంలో లేని తన శరీరాన్ని యిరవై నాలుగ్గంటల్లో స్పృహలేని రాధవద్దకు చేరవేశాడు రవి. అసలు విషయం అడిగేంత ఓపిక లేదు రవికి. అతని ఆవేశం చూచి రాధ తండ్రి వంటరిగా రాధ దగ్గర వదిలాడు.

"రాధా! కళ్లు తెరవ్వూ! నీ రవిని—వచ్చాను రాధా! రాధా పలకవూ! ఎందుకలా అయ్యావు రాధా! నీ రవిని అన్యాయం చేసి వెళ్తావా! రాధా!" రవి పిలుపులకు కొన ప్రాణంతో వున్న రాధ కళ్లు విప్పింది. ఎవరికోరకు స్పృహ లేకున్నా రాధప్రాణం తపిస్తూ వుందో—ఆ రవి తన ప్రక్కన వున్నాడు. అంతకన్నా రాధకేం కావాలి? ఒక ప్రాణికై తపించే మరో ప్రాణి వుందంటే జీవితానికి అంతకన్నా కోరదగింది యేముంటుంది? జన్మ తరించినట్లే వుంటుంది. రాధ తృప్తిగా, బరువుగా శ్వాస వదులుతూంది. "పలకవా రాధా!" అన్న రవి పిలుపుకు "తప్పులు చేస్తే మన్నించవూ!" అంది కళ్ళ నిండా నీళ్ళతో. "నన్నెందుకిలా బాధిస్తావు రాధా!" రవి పలికే ప్రతి మాటలో అతని హృదయావేదన రాధకు కన్పిస్తుంది. లేచి "రవీ వెళ్ళనా!" అంది జీవం లేని నవ్వుతో. "రాధా" గుండెలు తరుక్కుపోయేలా విలపిస్తున్నాడు రవి. రాధకు ఆయాసం ఎక్కువయింది. రవి రోదన విని అందరూ వచ్చారు. అందరినీ చూచి రాధ చెప్పలేక చెప్పలేక "నా తప్పులు మన్నించండి" అంటూ చేతులు జోడించి, ఆఖరిచూపు రవిపై నిలిచి తల ప్రక్కకు వాల్చింది. ప్రక్కనున్న వారిని కూడా మరిచి రాధపై తల వాదుకున్నాడు రవి. ఆఖరున చూచిన డాక్టరు అంటున్నాడు. "ఇలాంటి జబ్బు వున్నవారికి మితిమీరిన ఆనందంకానీ, దుఃఖంకానీ కలుగనివ్వకూడదు. అయిపోయింది ఆ అమ్మాయి జీవితం," అన్నాడు భారంగా. కడుపులో దేవినట్లయింది కన్నతండ్రికి. అనంత వాయువుల్లో లీనమైన రాధ ప్రశాంతంగా దీర్ఘనిద్ర పోతూంది. పదహారేళ్ల రాధ! ప్రపంచంపై నిర్లక్ష్యం యేర్పరచుకున్న రాధ! ఏ పాపం ఎరుగకుండా ఘోరఫలిత మనుభవించిన రాధ! దీర్ఘనిద్ర పోతూంది. అందరికీ రాధ చనిపోయింది కాని ప్రేమమూర్తి అయిన రవి హృదయంలో చిరంజీవిగా నిలచింది—రాధ కోరింది కూడా అదే. ★